2015-17 batch has given freshers party to 2016-18 batch on 17th December 2016.

During the event Senior Director Prof. M. Bhagwanth Rao, faculty members and senior students had motivational talks with them.





## దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి

విధ్యార్థులకు బహుమతుల ప్రదానం

**ఘట్‌కేసర్ రూరల్ :** విద్యార్థులు భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని అనురాగ్ విద్యా సంస్థల సీనియర్ డైరెక్టర్ భగవంత రావు అన్నారు. మండల పరిధిలోని వెంకటాపూర్ అనురాగ్ విద్యాసంస్థలలో ఎంబిఎ విద్యార్థులు శనివారం ప్రెషర్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు స్నేహసంబంధాలను పెంపొందించుకోవాలని అన్నారు. పాశ్చాత్య విషసంస్కృతి మోజులో పడి దేశ సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోవద్దని అన్నారు. తల్లిదండ్రుల, పెద్దలపట్ల వినయంగా నడుచుకోవాలని, పెద్దవారిని గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. సమాజం పట్ల బాధ్యతయుతంగా ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులు అటపాటలతో అందరిని అలరించారు. క్యాట్‌వాక్, సాంస్కృతి కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ముత్తారెడ్డి, ఎంబిఎ హెచ్‌వోడి సబిత, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

